ఫిబ్రవరి 25, 2003

## నోట్ల స్టేప్లింగ్ విధానానికి స్వస్తి పలకండి
## బ్యాంకులకు రిజర్వు బ్యాంకు విజ్ఞప్తి

నోట్ల స్టేప్లింగ్ విధానాన్ని బ్యాంకులు కొనసాగించడాన్ని నిషేధిస్తూ రిజర్వు బ్యాంకు ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949, సెక్షన్ 35 ఎ ను అనుసరించి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజలకు పరిశుభ్రమైన నోట్లను అందించాలన్న ఆశయంతో బ్యాంకు పై ఆదేశాలు జారీ చేసింది.

భారతీయ రిజర్వు బ్యాంకు ప్రజలకు, బ్యాంకులకు స్టేపుల్ చేయని కొత్త నోట్ల సరఫరా చేస్తూనే ఉంది. అయితే, బ్యాంకులు ఇవి ప్రజలకు జారీ చేసేముందు, స్టేపుల్ చేసి విడుదల చెయ్యడాన్ని బ్యాంకు గమనించింది. తిరిగి జారీకి యోగ్యమైన నోట్ల ప్యాకెట్లను కూడా ఈ బ్యాంకులు బలమైన తీగతో, అనేక మార్లు స్టేపుల్ చేసి విడుదల చేస్తున్నాయి. ఈ రకమైన స్టేప్లింగ్ విధానం వల్ల ప్రజలకు నోట్ల కట్టలను విప్పడంలో గాయాలు అవ్వడమే కాకుండా, ఈ ప్రక్రియలో నోట్లు చిరిగిపోయే ప్రమాదమూ ఉంది. తిరిగి ఇలాంటి చిరిగిన నోట్లను తీసుకోవడానికి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి.

భారతీయ రిజర్వు బ్యాంకు, భారత ప్రభుత్వాలకు నోట్ల స్టేప్లింగ్‌పై అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రపంచంలో ఏ దేశంలోనూ నోట్లకు స్టేప్లింగ్ చేసే పద్ధతి లేదని బ్యాంకు జరిపిన ఒక పరిశీలనలో వెల్లడైంది. 1998 నుండీ రిజర్వు బ్యాంకు నోట్లను స్టేపుల్

చెయ్యవద్దని బ్యాంకుల్ని కోరుతూనే ఉంది. బ్యాంకులు నోట్లను స్టేపుల్ చేసే పద్ధతిని నిషేదిస్తూ ఉత్తర్వులు నవంబరు, 2002 లో జారీ అయ్యాయి.

రిజర్వు బ్యాంకు తీసుకున్న ఈ చర్యల్ని ప్రజలు ఎంతగానో స్వాగతించారు. బ్యాంకుల శాఖల నుండి ప్రభుత్వ విభాగాల నుండి వచ్చిన నోట్లు బ్యాంకు కార్యాలయాల్లో, కట్టుదిట్టమయిన భద్రతా వలయంలో కెమోరాల నిఘా పర్యవేక్షణలో పూర్తిగా స్వయం చలనమైన (ఆటోమెటిక్) యంత్రాలచే పరిశీలింపబడతాయి.

అల్పనా కిల్లావాలా

జనరల్ మేనేజరు

పత్రికా ప్రకటన : 2002-2003/891.